సాక్షి
విశాఖపట్నం
3
ఆదివారం । 15 । జనవరి । 2023


స్నోయగం
విశాఖలో శనివారం దట్టంగా మంచు కురిసింది. అక్కయ్యపాలెం హైవేలో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించారు. - సాక్షి ఫొటోగ్రాఫర్


బులుసు మువ్వ కావ్యానికి జనరంజక పురస్కారం
ఫిబ్రవరి 9న అందజేత
4లో


వీసీ ప్రసాదరెడ్డికి ఉత్తర్వుల పత్రం అందిస్తున్న ముని స్వామి
జనాభా అధ్యయన కేంద్రానికి డిజిటల్ గడియారం
4లో

సం బరాల క్రాంతి

తెలిమంచు కురిసే వేళ.. ముత్యాల ముగ్గులతో కళకళలాడే ముంగిళ్లు.. హరినామ సంకీర్తనలను ఆలపిస్తూ నడయాడే హరిదాసులు.. అయ్యవారికి దండం పెడుతూ ఆడే డూడూ బసవన్నలు.. గొబ్బెమ్మల చుట్టూ లంగా ఓణీలను ధరించి నాట్యమాడే రమణీమణులు కొత్త అల్లుళ్ల సందళ్లు.. బావామరదళ్ల సరసాలు.. కాలుదువ్వే పందాల రాయుళ్లు .. ఇవే కదా .. అసలు సిసలైన సంక్రాంతి సంబరాలు. గతంలో పల్లెల్లో మాత్రమే కనిపించే ఈ సందడి నగరాలనూ తాకింది. గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా కాలనీల్లో సాగుతున్న సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. సింహగిరిపై శనివారం నిర్వహించిన వేడుకలు సంస్కృతీ సంప్రదాయాల మేళవింపుగా దర్శనమీయగా.. మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో సంక్రాంతి సరదాలు నింపింది.


మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్కులో భోగి మంట వద్ద మహిళల నాట్యం


ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ..


సింహగిరిపై డూడూ బసవన్నలు.. హరిదాసుల సందడి

అందరిలో ఆనందం నింపాలి

సాక్షి,విశాఖపట్నం: రాష్ట్రంలో పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంక్రాంతి పండగ చేసుకుంటున్నారని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మంత్రి తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం ఆనందోత్సాహాల మధ్య భోగి వేడుకలు జరుపుకున్నారు. మూడున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమపాలనతో పేద, ధనిక, మధ్య తరగతి ప్రజలంతా సంతోషంగా ఉన్నారన్నారు. సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతుల ఆనందంగా ఉన్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.


భోగి సంబరాల్లో పాల్గొన్న మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కుటుంబ సభ్యులు

వైద్యశాఖలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

మహారాణిపేట(విశాఖ దక్షిణ):వైద్య ఆరోగ్యశాఖలో వైద్యులు, ఇతర పోస్టులను కాంట్రాక్టు పద్ధతితో పాటు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం భర్తీ చేయడానికి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈనెల 21లోగా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో (రేసవానిపాలెం) అభ్యర్థులు దరఖాస్తులు సమర్పించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు శనివారం తెలిపారు. పిడియాట్రిక్స్ (5 పోస్టులు, కేజీహెచ్, డీహెచ్ అనకాపల్లి, డీహెచ్ పాడేరు), స్పెషల్ ఎడ్యుకేటర్ (ఒకపోస్టు, డీహెచ్ అనకాపల్లి), ఫ్రెండ్లీ హెల్త్ కౌన్సెలర్ (6 పోస్టులు, నర్సీపట్నం, యలమంచిలి, చోడవరం, పాడేరు, చింతపల్లి, అరకు), ఆస్పత్రి అటెండర్ (ఒక పోస్టు, నర్సీపట్నం), శానిటరీ అటెండర్ (2 పోస్టులు అనకాపల్లి, నర్సీపట్నం), సైక్రియాటిస్టు (ఒక పోస్టు, నర్సీపటnం), మెడికల్ ఆఫీసర్ (13 పోస్టులు, పాత రేసవానిపాలెం, నమ్మిదొడ్డి, సిద్ధేశ్వరం, చిన ముషిడివాడ, పెందుర్తి, ఆర్‌జీకే హౌసింగ్ కాలనీ, న్యూగాజువాక, గొల్లవీధి (అనకాపల్లి జిల్లా), ములగాడ, రంగిరీజు వీధి, నక్కవానిపాలెం, మారికవలస, సోమలింగపాలెం,) క్లినికల్ సైక్రియాటిస్టు (ఒక పోస్టు, పాడేరు), డెంటల్ టెక్నికల్ (ఒక పోస్టు,పాడేరు), భర్తీ చేస్తున్నారు. ఆసక్తి గ ల అభ్యర్థులు విద్యార్హత ధ్రువపత్రాలతోపాటు ఒక జత జిరాక్సు కాపీలను ఈనెల 21వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు డీఎంహెచ్‌వో కార్యాలయంలో సమర్పించాలన్నారు.

మారికవలస స్క్రాప్ గొడౌన్‌లో అగ్ని ప్రమాదం

రూ.20 లక్షలు విలువ చేసే 30 టన్నుల సామగ్రి దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైన గొడౌన్

మధురవాడ (భీమిలి): మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీకి సమీపంలోని స్క్రాప్ దుకాణంలో శుక్రవారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో స్క్రాప్ దుకాణం పూర్తిగా దగ్ధం అయింది. మంచుకు పొగ తోడవ్వడంతో కాలనీ పరిసర ప్రాంతాల్లో పొగ కమ్మేసింది. ప్రమాదంలో సుమారు రూ. 20లక్షలు విలువ చేసే 30టన్నుల వరకు సామగ్రి దగ్ధం అయి ఉంటుందని అంచనా వేస్తున్నారు. రాత్రి 9.30 వరకు ఇక్కడ సిబ్బంది లోడింగ్ అండ్ అన్‌లోడింగ్ పనులు చేసుకుని ఇంటికి వెళ్లారు. ఒకేసారి దుకాణంలో నుంచి మంటలు రావడంతో అర్ధ రాత్రి 12 గంటలు సమయంలో స్థానికులు గమనించి తనకు సమాచారం ఇచ్చారని, తాను, తన సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశానని యజమాని పిట్టోడు తెలిపాడు. ఆరేళ్లుగా ఇక్కడ గోదాము నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

విహార యాత్రలో విషాదం

- తంతడి బీచ్‌లో ఇద్దరు గల్లంతు
- ఒకరి మృతదేహం లభ్యం
- ఢిల్లీకి చెందిన యువకుడి కోసం గాలింపు



ప్రశాంత్ మృతదేహాన్ని ఒడ్డుకు తీసుకువస్తున్న దృశ్యం

పరవాడ: బీచ్ అందాలను చూసేందుకు వెళ్లిన ఇరు కుటుంబాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు తంతడి తీరంలో గల్లంతైన ఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకొంది. వారిలో అనకాపల్లికి చెందిన కడలి లీలా ప్రశాంత్ (30) మృతదేహం లభ్యం కాగా ఢిల్లీకి చెందిన లక్ష్యవర్మ (14) ఆచూకీ లభ్యం కాలేదు. పరవాడ ఎస్ఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలు.. అనకాపల్లి రాణిగారి పూలతోటకు చెందిన లీలా ప్రశాంత్ కుటుంబానికి ఢిల్లీకి చెందిన రేణుక కుటుంబంతో ఫేస్‌బుక్ ద్వారా కొంత కాలం క్రితం పరిచయం ఏర్పడింది. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రేణుక తన చెల్లి కుమారుడైన లక్ష్యవర్మను వెంటబెట్టుకొని రెండు రోజుల క్రితం అనకాపల్లిలో లీలా ప్రశాంత్ ఇంటికి వచ్చారు. రెండు రోజులుగా వీరంతా విశాఖ పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు. లీలాప్రశాంత్ తన తల్లి సూర్యకళ, తండ్రి సత్యనారాయణ, స్నేహితులు రేణుక, ఆమె చెల్లి కుమారుడైన లక్ష్య వర్మను వెంటబెట్టుకొని శనివారం సాయంత్రం ఆటోలో అచ్యుతాపురం మండలం తంతడి బీచ్‌కు వచ్చారు. లక్ష్య వర్మ, లీలా ప్రశాంత్ నీటిలోకి దిగి స్నానం చేస్తున్నారు. పెద్ద అలలు వచ్చి లక్ష్యవర్మను లోపలికి ఈడ్చుకుపోయాయి. ఆ యువకుడిని కాపాడేయత్నంలో లీలా ప్రశాంత్ కూడా కొట్టుకుపోయాడు. స్థానిక యువకులు కొందరు సముద్రంలో కొట్టుకుపోతున్న లీలా ప్రశాంత్‌ను కాపాడి ఒడ్డుకి చేర్చినా ఫలితం దక్కలేదు. అప్పటికే అతను మృతి చెందాడు. గల్లంతైన లక్ష్య వర్మ జాడ తెలియరాలేదు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. చీకటి పడడంతో గాలింపు చర్యలకు అవరోధం ఏర్పడింది. లభ్యమైన లీలా ప్రశాంత్ మృతదేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రి మార్చురీలో ఉంచారు. ఇరు కుటుంబాల సభ్యులు తీరం వద్ద బోరున విలపిస్తున్న తీరు స్థానికులను కంట తడిపెట్టించింది. కేసును పరవాడ సీఐ పెదిరెడ్ల ఈశ్వర్రావు దర్యాప్తు చేస్తున్నారు.

బులుసు మువ్వ కావ్యానికి జనరంజక పురస్కారం

తగరపువలస: స్థానిక పద్యకవి బులుసు వెంకటేశ్వర్లు రచించిన మువ్వ కావ్యం రావి రంగారావు సాహిత్యపీఠం నిర్వహిస్తున్న జనరంజక కవి ప్రతిభా పురస్కారానికి–2022 ఎంపికయింది. దీనిని ఫిబ్రవరి 9న గుంటూరు బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక వద్ద నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగపు పూర్వ ప్రాచార్యులు గుజ్జర్లమూడి కృపాచారి, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పూర్వసభ్యుడు గుత్తికొండ సుబ్బారావు, ప్రముఖ సాహితీ విమర్శకుడు డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెలుగోలు నాగరాజ్యలక్ష్మి తదితరుల చేతుల మీదుగా పురస్కారం అందుకోనున్నారు. బులుసు మువ్వ కావ్యంలో అభ్యుదయ సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ పద్యరచన చేశారు. ఇప్పటి వరకు ఆయన 20 పుస్తకాలు రచించగా మూడు ముద్రణ పూర్తి చేసుకున్నాయి.

చిన్నారిపై సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ లైంగిక దాడి

నిందితుడికి 27వ వరకు రిమాండ్ విధించిన మేజిస్ట్రేట్

ఉక్కునగరం(గాజువాక): స్టీల్‌ప్లాంట్ సీఐఎస్ఎఫ్‌కు చెందిన కానిస్టేబుల్ నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. దాడిలో గాయపడిన చిన్నారి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలివీ.. సీఐఎస్ఎఫ్ కాలనీలో నివసిస్తున్న సిబ్బంది పిల్లలు శుక్రవారం రాత్రి ఆడుకుంటున్నారు. సీఐఎస్ఎఫ్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్న కానిస్టేబుల్ రాజేష్ సింగ్ తన పిల్లలతో ఆడుకుంటున్న పక్క క్వార్టర్‌కు చెందిన చిన్నారిని ఎత్తుకుని వేరే ప్రాంతానికి తీసుకువెళ్లాడు. కొద్దిసేపటికి ఇంటికి చేరుకున్న ఆ చిన్నారి ఏడుస్తుండటంతో తల్లిదండ్రులు ప్రశ్నించారు. వెంటనే ఆ చిన్నారిని ఆస్పత్రికి తీసుకు వెళ్లారు. సమాచారం తెలిసిన స్టీల్‌ప్లాంట్ పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ చిన్నారి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద అతనిపై కేసు నమోదు చేశారు. రాత్రి మేజిస్ట్రేట్ ముందు హాజరుపర్చగా అతనికి ఈ నెల 27వ తేదీ వరకు రిమాండ్ విధించారు. ఈ సంఘటన సీఐఎస్ఎఫ్ వర్గాల్లో దిగ్భ్రాంతిని కలిగించింది.

వైభవుడి ఆలయంలో గోదాదేవి కల్యాణం



వేదికపై ఆసీనులైన గోదారంగనాథుల ఉత్సవ విగ్రహాలు

మురళీనగర్(విశాఖ ఉత్తర): కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం ముగింపు సందర్భంగా గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం కన్నులపండువగా జరిగింది. తెల్లవారుజాము 4.30 గంటలకు వైభవుడికి ప్రత్యేక పూజలు చేశారు. 5.15 గంటలకు భోగి మంట వేసి గోదాదేవి అమ్మవారి ప్రదక్షిణ నిర్వహించారు. అమ్మవారి తరఫున శ్రీరంగనాథుడికి తిరుప్పావై సేవా కాలంలో భాగంగా 30వ పాశురం వినిపించారు. మహిళలు ముగ్గులు వేసి సంక్రాంతి లక్ష్మికి ఆహ్వానం పలికారు. ఆలయం ఉత్తర ద్వారం సమీపంలో నిర్మించిన ప్రత్యేక వేదిక వద్దకు సాయంత్రం గోదారంగనాథుల ఉత్సవ విగ్రహాలను తోడ్కొని వచ్చి ఆశీనులను గావించారు. వేదికపై 40 మంది కల్యాణ దాతలు పాల్గొన్నారు. ఆలయ ఈవో బందారు ప్రసాద్ పర్యవేక్షణలో అర్చకులు వాసు, శేష స్వాముల ఆధ్వర్యంలో గోదారంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. అనంతరం దాతలు, భక్తులకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

శారదాపీఠంలో విశేషంగా భోగి వేడుకలు



శారదాపీఠంలో భోగిమంట వద్ద పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి, స్వాత్మానందేంద్ర సరస్వతి

సింహాచలం: విశాఖ శ్రీశారదాపీఠంలో శనివారం భోగి పండగ వేడుకలు విశేషంగా జరిగాయి. తెల్లవారుజామున పీఠం ప్రాంగణంలో భోగి మంటను శాస్త్రోక్తంగా వేశారు. పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి భోగి మంటకు పూజలు నిర్వహించారు. పీఠం నిర్వహణలో ఉన్న శంకరాచార్య వేద పాఠశాల విద్యార్థులు భోగి మంటలో పిడకలు వేశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు పీఠాధిపతులు శుభాశీస్సులు అందజేశారు.

జనాభా అధ్యయన కేంద్రానికి డిజిటల్ గడియారం

ఏయూక్యాంపస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం జనాభా అధ్యయన కేంద్రానికి నూతనంగా డిజిటల్ గడియారం ఏర్పాటు చేస్తున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వారు దీనికి రూ.4.03 లక్షలు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు లేఖను జనాభా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య బి.మునిస్వామి ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డికి అందజేశారు. ప్రతీ ఏడాది ఏయూలోని జనాభా అధ్యయన కేంద్రంలో జరుగుతున్న అధ్యయనాలు, నివేదికలను పరిశీలించి కేంద్రానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులకు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నిధులను అందిస్తోంది. ప్రస్తుతం అందించిన నిధులతో నూతనంగా డిజిటల్ గడియారం ఏర్పాటు చేస్తారు. దీనితో జనాభా వృద్ధిని తరచూ డిజిటల్ గడియారంలో తెలుసుకునే అవకాశం ఉంటుంది.

4.8 కిలోల గంజాయితో ముగ్గురి అరెస్ట్

మధురవాడ(భీమిలి): గంజాయి అక్రమంగా కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు. సబ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వెంకటరావు తెలిపిన వివరాలివీ. వాంబేకాలనీ జంక్షన్ నగరంపాలెం రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహించిన పోలీసులు గంజాయి కలిగి ఉన్న స్వతంత్రనగర్‌కు చెందిన పెద్దిన రవి, కాళ్ల సూరిబాబు, డాక్‌యార్డ్ కాలనీకి చెందిన సిగటాపు సాయి అవినాష్‌లను అరెస్ట్ చేశారు. వారి నుంచి 4.8 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. వీరు కొద్ది కాలంగా విశాఖపట్నం రైల్వేస్టేషన్ దగ్గర నుంచి గంజాయి తెచ్చి చిన్న చిన్న పొట్లాలు కట్టి మధురవాడ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు కేసు విచారణలో తేలింది.

అమ్మకం ప్రకటన

(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంకరప్సీ కోడ్, 2016 క్రింద)

మెసర్స్ ISR ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (మూసివేతలో ఉంది)

లిక్విడేటర్ చిరునామా: ఫ్లాట్ నం.101, ఇ.నం.6-40, సుప్రభాత్ టౌన్‌షిప్, వెంచర్-2, కాచవాని సింగారం, హైదరాబాద్-500088, తెలంగాణ

లిక్విడేషన్ ఎస్టేట్‌లో భాగంగా ఏర్పడిన మెసర్స్ ISR ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (మూసివేతలో ఉంది) యొక్క దిగువ తెలిపిన ఆస్తులు లిక్విడేటర్‌చే విక్రయించబడుచున్నాయి. ఇ-ఆక్షన్ ప్లాట్‌ఫారం https://www.bankauctions.in/ ద్వారా 31.01.2023న నిర్దేశిత టైమ్ స్లాట్‌లో (ప్రతీ 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) దిగువ సంతకందారుచే అమ్మకం జరుగుతుంది.

క్ర.సం	ఆస్తి వివరణ విడి లాట్లలో దిగువ విధంగా:	రిజర్వు ధర రూ.లక్షలలో	బయానా రూ.లక్షలు
లాట్ నం.1	**ఆస్తి నం.1:** విశాఖపట్నం, మధురవాడ సబ్‌రిజిస్ట్రీ, పరదేశిపాలెం గ్రామం, మరికవలస, పట్టా నం.228, 288, 233, 197, 49, 230, 235, 37, 27, 52 మరియు 13, సర్వే నం.159/1, 115/2 మరియు 3, డీ.నం.5-53చే కవర్ చేయబడిన 3825 చదరపు అడుగుల ఏసీసీ షెడ్డుతో పాటు 2844 చదరపు గజాల విస్తీర్ణంలో జీవీఎమ్‌సీ పరిధిలోని పారిశ్రామిక సహిత నివాస భూమి, భవనం మరియు షెడ్లు **సరిహద్దులు:- ఉత్తరం:** దారి (సర్వే నం.117లోని భూమి), **దక్షిణం:** హెచ్. భాస్కర్‌రావుకు చెందిన భూమి, **తూర్పు:** 40 అ. వెడల్పు రోడ్డు, **పశ్చిమం:** సయ్యద్ మున్వార్‌కు చెందిన సైట్.	900.00	90.00
	ఆస్తి నం.2: విశాఖపట్నం, మధురవాడ సబ్‌రిజిస్ట్రీ, పరదేశిపాలెం గ్రామం, మరికవలస, పట్టా నం.228, 288, 233, 197, 49, 230, 235, 37, 27, 52 మరియు 13, సర్వే నం.159/1, 115/2 మరియు 3, డి.నం.5-53చే కవర్ చేయబడిన 3059 చదరపు గజాల విస్తీర్ణంలో జీవీఎమ్‌సీ పరిధిలోని పారిశ్రామిక సహిత ఖాళీ నివాస భూమి **సరిహద్దులు:- ఉత్తరం:** దారి (సర్వే నం.117లోని భూమి), **దక్షిణం:** హెచ్. భాస్కర్‌రావుకు చెందిన భూమి, **తూర్పు:** శ్రీమతి అనీలా బేగంకు చెందిన సైట్, **పశ్చిమం:** గెడ్డ.		
లాట్ నం.2	**ఆస్తి నం.1:** విజయనగరం జిల్లా, కొత్తవలస రిజిస్ట్రీ, కొత్తవలస పంచాయతీలోని డి.నం.8-110 సమీపాన, సదరన్ రోడ్డు నుండి గిడిజాల, వార్డు నం.8, సర్వే నం.141/3ఎచే కవర్ చేయబడిన 6146.80 చదరపు గజాల విస్తీర్ణంలోని పారిశ్రామిక సహిత ఖాళీ నివాస భూమి **సరిహద్దులు:- ఉత్తరం:** గిడిజాల నుండి కొత్తవలస నుండి విజయనగరం రోడ్డు, **దక్షిణం:** గోరపల్లి కుటుంబానికి చెందిన భూమి, **తూర్పు:** వీరసాగరం గెడ్డ మరియు **పశ్చిమం:** సర్వే నం.141/2ఎలోని మెట్ట భూమి.	1260.00	126.00
	ఆస్తి నం.2: విజయనగరం జిల్లా, కొత్తవలస సబ్‌రిజిస్ట్రీ, కొత్తవలస పంచాయతీలోని డి.నం.8-110 సమీపాన, జెడ్‌పీ హైస్కూల్ వరకు దగ్గర, వార్డు నం.8, సర్వే నం.141/1ఎచే కవర్ చేయబడిన 7744 చదరపు గజాల విస్తీర్ణంలోని పారిశ్రామిక సహిత ఖాళీ నివాస భూమి **సరిహద్దులు:- ఉత్తరం:** గిడిజాల నుండి కొత్తవలస నుండి విజయనగరం రోడ్డు, **దక్షిణం:** గోరపల్లి కుటుంబానికి చెందిన మెట్ట భూమి, **తూర్పు:** సర్వే నం.141/2ఎ లోని మెట్ట భూమి, వీరసాగరం గెడ్డ మరియు **పశ్చిమం:** కొత్తవలస నుండి విజయనగరం రోడ్డు.		

ఇ-వేలం తేది: 31.01.2023 మరియు సమయం:- లాట్ నం.1: 11.00 గం. నుండి 13.00 గంటలు; లాట్ నం.2: 13.00 గం. నుండి 15.00 గంటలు

బయానాను ఖాతాలో లేదా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లింపు ద్వారా డిపాజిట్ చేయవచ్చును.

ఆసక్తిగల దరఖాస్తుదారులు సర్వీస్ ప్రొవైడర్ వెబ్ పోర్టల్ అంటే https://www.bankauctions.in/ లో లభించే ఆన్‌లైన్ ఇ-వేలం నియమ నిబంధనలు, బిడ్ ఫారం, అర్హత ప్రమాణాలు, బిడ్డర్ డిక్లరేషన్, బయానా అవశ్యకత మొదలైనవి కలిగిన పూర్తి ఇ-వేలం ప్రాసెస్ ఇన్ఫర్మేషన్ డాక్యుమెంట్‌ను రిఫర్ చేయగలరు లేదా ఇమెయిల్: 12283kumar@icmaim.in ద్వారా పొందగలరు.

ఇ-వేలంలోని ఏదేని నియమ నిబంధనలు అంగీకరించడానికి లేదా రద్దు చేయడానికి లేదా పొడిగించడానికి లేదా మార్పు చేయడానికి లిక్విడేటర్ హక్కు కలిగి ఉన్నారు (లేదా) లిక్విడేటర్ ఇ-వేలాన్ని (లేదా) ఇ-వేలంలోని ఏదేని ఐటమ్‌ను ఏ సమయంలోనైనా రద్దు చేయవచ్చును. ఎలాంటి కారణాలు తెలియజేయకుండానే ఏదేని బిడ్డను తిరస్కరించడానికి అతను హక్కు కలిగి ఉన్నారు.

బయానా (అంటే రిజర్వు ధరలో 10%) మరియు డాక్యుమెంట్ల దాఖలుకు గడువు తేది 30.01.2023

ఇ-వేలం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన" మాత్రమే నిర్వహించబడును.

తేది: 15.01.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- ప్రదీప్‌కుమార్ శ్రవణం (లిక్విడేటర్)
IBBI Reg No.: IBBI/IPA-003/IP-N000100/2017-18/11009
Contact: 8008882331

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సలహాదారుడిగా లక్ష్మీనారాయణ



లక్ష్మీనారాయణను సత్కరిస్తున్న ఫోరం ప్రతినిధులు

బీచ్‌రోడ్డు: నేషనల్ చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సలహాదారుడిగా సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణను ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకుంది. ఈ సందర్భంగా బాల వికాస ఫౌండేషన్ ప్రతినిధులు ఆయన్ని శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో నవర ప్రకాశరావు, శాంతి భూషణ్, హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.